## యువతీ, యువకులకు క్రీడల పోటీలు : సీఐ

**రామాయంపేట, జనవరి 4, ప్రభాతవార్త :** రామాయంపేట సర్కిల్ పరిధిలోని 5 మండలాలకు సంబంధించిన యువతీ, యువకులకు క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు రామాయంపేట సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని రామాయంపేట, నిజాంపేట, నార్సింగి, చేగుంట, చిన్న శంకరంపేట మండలాల యువతీ, యువకులకు రామాయంపేట పోలీస్‌శాఖ, మెదక్ జిల్లా తరపున క్రికెట్, వాలీబాల్, షటిల్ మొదలగు క్రీడలలో పోటీలు నిర్వహించనున్నామన్నారు. ఇందుకు గాను ఉత్సాహవంతులు విధిగా తమ తమ టీమ్‌ల వివరాలను మీమీ పోలీస్ స్టేషన్‌లలో ఈనెల 6వ తేదీ లోపు సమర్పించాలని సూచించారు. ఆ తర్వాత రెండు, మూడు, రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలలో ఆటలు ఆడించి, గెలిచిన టీమ్‌లను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపించబడునని వివరించారు. పూర్తి వివరాల కోసం రామాయంపేట ఎస్ఐ - 9490617051, నిజాంపేట ఎస్ఐ 9490619189, నార్సింగి ఎస్ఐ 9490619184, చేగుంట ఎస్ఐ 9490617052, చిన్న శంకరంపేట ఎస్ఐ 9490617053 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అన్నారు.




## చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

**కంది, జనవరి 4, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పంపిణి చేశారు. మండల కేంద్రమైన కందిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు హాజరుకాగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ నిరుపేదల ఇండ్లలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెద్ద కొడుకుగా తన వంతు సేవలను ఆయా కుటుంబాలకు అందిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పేదవాడు అవస్థలు పడకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. భారత దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా, రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా సిఎం కేసిఆర్ పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, కంది సర్పంచ్ విమల వీరేశం, లబ్దిదారులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రోజాశర్మ

### వివేకానంద ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని

## యువత దేశాభివృద్ధికి పాటు పడాలి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**సిద్దిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :**

స్వామి వివేకానంద అశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత శక్తి సామర్థ్యాలను దేశాభివృద్ధికి పునరంకితం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళా నిలయంలో జిల్లా యువజన సర్వీసుల, క్రీడల శాఖ అధ్వర్యంలో బుధవారం జిల్లా యువజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, శిక్షణ కలెక్టర్ ఫైజన్ అహ్మద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేశానికి యువశక్తి బలమని యువత సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జానపద నృత్యాల విభాగంలో మొదటి బహుమతి గుస్సాడి నృత్యం, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినలకు రెండో బహుమతి, విక్కీ డ్యాన్స్ దుబ్బాక గ్రూపుకు పాటలలో మొదటి బహుమతి, ప్రసాద్ రాగమాధురి గ్రూపుకు రెండో బహుమతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) మూడో బహుమతి దక్కించుకున్నారు. వ్యక్తిత్వ పోటీలలో మొదటి బహుమతి శ్రీహితరెడ్డి, రెండో బహుమతి సోహా సంరిన్‌లను దక్కించుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ, క్రీడాశాఖ అధికారి నాగేందర్, సెట్విన్ కో-అర్డినేటర్ అమీనాభాను, స్పోర్ట్ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, యువజన సంఘాల సమితి జిల్లా ఉపాధ్యక్షులు అధికం రాజగౌడ్, చేపూరి విజయ్‌కుమార్‌గౌడ్, అర్జున్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథాలవస్థలో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాల పరిశీలన



శిథాలవస్థలో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**కొహెడ, జనవరి 4, ప్రభాతవార్త :**

మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని బస్వాపూర్, తంగళ్లపల్లిలలోని శిథాలవస్థలో ఉన్న అరోగ్య ఉప కేంద్రాలను బుధవారం డిఎంహెచ్ఓ డాక్టర్ కాశీనాథ్, ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్‌లు పరిశీలించారు. మండల పరిధిలోని బస్వాపూర్, తంగళ్లపల్లి గ్రామాలలోని ఉప అరోగ్య కేంద్రాలు శిథాలవస్థలో ఉన్నాయని ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించాలని మంత్రి అదేశించడంతో శిథాలవస్థలో ఉన్న ఉప అరోగ్య కేంద్రాలను పరిశీలించారు. నూతన భవనాల నిర్మాణం కోసం మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అనంతరం డాక్టర్ కాశీనాథ్‌ను ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మధుసూదన్, తంగళ్లపల్లి సర్పంచ్ పాము నాగేశ్వరీ శ్రీకాంత్, ఎంపిటిసి కొనే శేఖర్, ఎఎంసి డైరెక్టర్ పిల్లి సంపత్, డాక్టర్ మాజీముద్దీన్, ప్రకాష్, సిహెచ్ఓ, ఎఎన్ఎంలు, అశ కార్యకర్తలు ఉన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష, కార్యదర్శులుగా మధు, జనార్ధన్**

**సిద్దిపేట రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్‌లను జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నూతన కమిటీ 17 మంది కౌన్సిల్‌తో 11 మంది జిల్లా కార్యవర్గ సభ్యులు, అరుగురు అఫీస్ బేరాలను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ జిల్లాలోని విద్యా రంగ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ సమస్యల సాధనకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఏఐఎస్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జనార్ధన్‌లు మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటలు చేస్తామన్నారు. జిల్లాలో నిర్మాణ కమిటీలు వేసి బలమైన విద్యార్థి సంఘంగా తయారు చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు తెలియజేస్తూ చైతన్యం చేస్తామన్నారు. తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు మంద పవన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామగల నరేష్, అర్గనైజింగ్ కార్య దర్శిగా చిట్యాల శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఠాకూర్ సంపత్, జిల్లా కోశాధి కారిగా ఇప్పల పూజిత, కార్యవర్గ సభ్యులుగా వర్షిని, కళ్యాణ్, రవీందర్, ప్రవీణ్, అవేజ్‌తో పాటు కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి హరీష్ రావు

**అల్లాదుర్గం, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టెలికామ్ అడ్వైజర్ కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

# సంగారెడ్డి బిఆర్ఎస్‌లో విభేదాలు?

## నేను అభ్యర్థినే అంటున్న పట్నం మాణిక్యం

## ఇప్పటికే ముమ్మరపర్యటనల్లో మాజీ ఎమ్మెల్యే చింతా



**సంగారెడ్డిబ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల వాతావరణం మొదలైంది. అధికారికంగా ఎన్నికలకు సంవత్సర కాలం ఉన్నప్పటికి, అధికార ప్రతిపక్షపార్టీ దూకుడుతో రాష్ట్రంలోరాజకీయ వేడి కాజుకుంటుంది. ఎప్పడు ఎన్నికలు వస్తాయో తెలియని పరిస్థితులు నెలకొనడంతో ఆశవాహులు తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తూన్నారు. అందులో భాగంగా అధికారి బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తాను అభ్యర్థినేనని, తనకు అన్ని అర్హతలు ఉన్నయంటూ ఏకంగా, మీడియా సమావేశం పెట్టి తెలుపడంతో సంగారెడ్డిలో రాజకీయ దుమారం రేగింది. దినితో సంగారెడ్డి బిఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు ఉన్నాయా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. అప్పటికే నియోజక పర్యటనలో ఉన్న చింతా.. మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఎప్పటికప్పుడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. అధికారికంగా, ఎమ్మెల్యే కానప్పటికి, అధికార పార్టీ ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజలకు అందేలా కృషిచేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. అంతేకాకుండా రాబోయో శాసనసభ ఎన్నికలలో సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింతాప్రభాకరే అన్న సంకేతాలు పార్టీ కార్యాకర్తల్లో కోనసాగాయి. కాని అధికారి పార్టీలోని మరికోంత మంది నాయకులు పార్టీ టికెట్లు అశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో చింత వ్యుహం ఏలా ఉంటుందో చూడాల్సి ఉంది. పట్నం మాణిక్యం విలేకరుల సమావేశం సమయంలో చింత ప్రభాకర్ నియోజకవర్గం పర్యటనలో ఉండటం విశేషం.

**తాను బిఆర్ఎస్‌పార్టీ నియెజకవర్గ అభ్యర్థిఎందుకు కాకూడదు**

పార్టీలో కష్టపడి పనుచేస్తూ పార్టీ టికెట్ ఆశించడంలో తప్పులేదు కదా..నాకు అన్ని అర్హతలు ఉన్నాయంటూ డిసిసిబి ఉపాధ్యక్షులు పట్న మాణిక్యం చేసిన వ్యాఖ్యలు సంచలనం రేకెత్తిస్తున్నాయి. మరికొంత మంది నాయకులు టికెట్లు ఆశిస్తున్నట్లు తెలిస్తోంది. ఎన్నికల సమయం నాటికి, మరింత మంది టికెట్ ఆశించే ఆవకాశం ఉందని తెలుస్తోంది.దీనిపై ఆదిష్టానం దృష్టిసారించి, పార్టీలోని విభేదాలు పెరగకుండా చర్యలు తీసుకుంటే, వచ్చే ఎన్నికల నాటికి సమస్య జటిలంకాకుండా చేయవచ్చునని బావిస్తున్నారు.

పార్టీ టికెట్ ఆశిస్తున్నానంటూ పట్నం మాణిక్యం బుధవారం ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పడంతో ప్రస్తుతం రాజకీయవర్గాలలో ఇదేహట్ టాపిక్‌గా మారింది. రాబోయేశాసనసభ ఎన్నికలల్లో పార్టీ టికెట్ మళ్ళీ చింతప్రభాకర్‌కే వస్తుందని నమ్మకంతో ఉన్న ఆయన అభిమానులకు పట్నం మాణిఖ్యం ప్రకటన ఆలోచనలో పడేసింది. ప్రస్తుతం బిఆర్ఎస్‌పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవితో పాటు, రాష్ట్రచేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ఉన్న చింతప్రభాకర్ పార్టీకి అన్ని తానై పార్టీని నడిపిస్తున్న తరణంలో మరో అభ్యర్థి టికెట్ ఆశిస్తున్నానంటూ బహిరంగంగా ప్రకటించడం పార్టీలో చర్చకు తారితీసింది. పార్టీలో ముసలం మొదలైందనే వాదనకూడ వినిపిస్తోంది. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవనిపైకి ప్రకటిస్తున్నప్పటికి, జరుగుతున్న పరిణామాలు అందుకు బిన్నంగా ఉన్నయని రాజకీయ వర్గాల వారు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు సంగారెడ్డిని యోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో ఒకటే కేంద్రంగా ఉన్న ప్రస్తుతతరుణంలో పట్నం మాణిక్యం ప్రకటన అనంతరం పార్టీలో రెండు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని పార్టీవర్గాలు భావిస్తున్నాయి.పట్నం మాణిక్యం తన మనసులోని మాటను బయట పెట్టడంతో, పార్టీటికెట్ ఆశించేవారు ఉన్నారనే సంకేతాలు పార్టీ క్యాడర్‌కు వెళ్ళాయి. పార్టీటికెట్ ఎవరికి ఇస్తుందనే విషయం అలా ఉంచితే, శాసనసభకు ఎన్నికల ప్రకటన వెలువడే వరకు ఇప్పుడున్న రాజకీయ వాతవరణం వేడెక్కే ఆవకాశం ఉంది.

## లోక కళ్యాణార్థమే

# గాయత్రి మహా మంత్ర పునర్చన యజ్ఞం

**-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి**

**కొల్చారం, డిసెంబర్4 ప్రభాతవార్త:**

లోక కళ్యాణార్థమే అక్షర లక్షల శ్రీ గాయత్రి మహా మంత్ర పునర్చన యజ్ఞమని, ఆ భగవంతుని దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. బుధవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామ శివారులోని శ్రీ మదనానంద ఆశ్రమంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. రంగంపేట గ్రామ శివారులోని శ్రీ మదనానంద ఆశ్రమంలో గత మూడు రోజులుగా నర్సాపూర్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గురు మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో అక్షర లక్షల శ్రీ గాయత్రి మహా మంత్ర పునర్చన యజ్ఞం నిర్వహించారు. ఆఖరి రోజున పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులు పొందారు. గత మూడు రోజులుగా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న పురోహితులకు శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆశ్రమ ప్రాంగణం శ్రీ దత్తాయ నామ స్మరణతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, ఎనగండ్ల సర్పంచి దమ్మన్నగారి వీరారెడ్డి, నాయకులు బండి రమేష్, సత్యాగౌడ్, యాబన్నగారి రవితేజారెడ్డి, సాయాగౌడ్, సంగమేశ్వర్, మద్దెల చంద్రశేఖర్, మాధవానంద స్వామి శిష్య బృందం, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



సాహిత్య అకాడమీ అవార్డులతో జగదేవ్‌పూర్ మండల వాసులు

## జగదేవ్‌పూర్ వాసులకు మహాజన సాహిత్య అకాడమీ అవార్డులు

**జగదేవ్‌పూర్, జనవరి 4 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండలంలోని పలువురు వివిధ రంగాలలో సేవలు అందించిన ప్రముఖులకు మహాజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సావిత్రిబాయిపూలే 192వ జయంతి సందర్భంగా సాహిత్య అకాడమీ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ కవి, జర్నలిస్టు సతీష్‌చందర్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరిశంకర్, మహాజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కన్వీనర్ కామల్ల అయిలయ్య చేతులమీదుగా జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, సంఘం ముఖ్య సలహాదారుడు, జర్నలిస్టు బలరాంముదిరాజ్‌లకు బిసిరత్న అవార్డు అందజేయగా మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దాసరి కృష్ణ, మర్కుక్ మండలానికి చెందిన మేకల కనకయ్యముదిరాజ్‌లకు సేవారత్న అవార్డులను అందించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారు మాట్లాడుతూ ఈ అవార్డులతో సమాజంలో తమ బాధ్యత పెరిగిందని, మున్ముందు తమవంతు కృషిని సమాజానికి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరేపల్లి సుజాత, పసునూరి రవీందర్, భూపతి, వెంకటేశ్వర్లు, కవులు, కళాకారులు, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు హేమ సురేష్, మండల మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ, కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్, బిఎన్ఆర్ఎస్‌కె జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి, ముదిరాజ్ నాయకులు పెద్దమల్లు రాజయ్య, చెక్కల నరేష్, బాబు, కిషన్, బోయిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో స్నేహిత మహిళా సహాయ కేంద్రం

### నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేటలో మహిళల రక్షణ కోసం స్నేహిత కేంద్రం ఈనెల 5న జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ప్రారంభం కాబోతుంది. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతువస్తుంది. ఇప్పటికే జిల్లా కేంద్రంలో షీ టీమ్స్, మహిళ పోలీసు స్టేషన్, భరోసా సెంటర్, సఖీ సెంటర్‌లు మహిళల కోసం పని చేస్తున్నాయి. దీనికి తోడు మహిళా రక్షణ కోసం స్నేహిత కేంద్రాన్ని ప్రారంభించడానికి సర్వసిద్ధం చేశారు. స్నేహిత కేంద్రంలో గృహ హింసకు గురియైన మహిళలకు సేవలు అందించనున్నారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్, సైకో సోషల్ కౌన్సిలింగ్, సైకాలజిస్ట్ ట్రీట్మెంట్, మెడికల్, లీగల్, లీగల్ ఏయిడి, షెల్టర్ సపోర్టు తదితర సేవలను అందించనున్నారు. దీనికి తోడు డివిసి కేసులను కోర్టులో ఫైల్ చేయడం మానిటర్ చేయనున్నారు. అలాగే జీవనోపాధికి కృషి చేయడంతో పాటు అవసరమైన స్కిల్ డెవలఫ్‌మెంట్ శిక్షణ, జాబ్ ప్లసెమ్మంట్ కోసం సహాయ సహకారాలు అందించనున్నారు. స్కూల్, కాలేజీల్లో కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా నివసించే మహిళలు తమ జీవితాల్లో ఎప్పుడైనా హింసకు గురైతే స్వార్డ్ సెంటర్‌ను సందర్శిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అలాగే సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ అవరణలో నూతనంగా అధునికరించిన రూరల్ పోలీసు స్టేషన్‌ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.




జిల్లా కేంద్రంలో ప్రారంభానికి సిద్ధం చేసిన స్నేహిత కేంద్రం

**అడపడుచులకు అత్మీయ భరోసా**

మహిళ రక్షణతో పాటు ఫ్రెండ్లీ పోలీసు ప్రభుత్వం అనటానికి నిదర్శనం స్నేహిత కేంద్రమేనని మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో స్నేహిత కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మహిళల రక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సిద్దిపేటలో మహిళ పోలీసు స్టేషన్, సఖి,భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్నేహిత కేంద్రం ద్వారా మహిళలకు అనేక ప్రయోజనాలు పొందేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## భూ సమీకరణ

# ఈ నెల 10 లోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:**

జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూ సమీకరణ (ల్యాండ్ పూలింగ్) ఈ నెల 10లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధింత ఆర్డీవోలు, తాహసిల్దార్లకు ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాజర్షి షాలతో కలసి రెవెన్యూ డివిజనల్ అధికారులు, తాహసిల్దార్లతో భూ సమీకరణ, హై వాల్యూకాలనీస్, స్టేబిట్స్, జిఓ 59 దరఖాస్తులు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమీకరణ ఈ నెల 10 లోగా పూర్తి చేసేలా ఆయా తాహసిల్దార్లు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు లేకుండా భూ సమీకరణ పూర్తి కావాలని తెలిపారు. ఆయా మండలాల తాహసిల్దార్లు నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని సూచించారు. జీవో 59 కింద వచ్చిన దరఖాస్తుల సమగ్ర నివేదికను అందించాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, అంబాదాస్, కలెక్టరేట్ ఏఓ మహిపాల్‌రెడ్డి, ఆయా మండలాల తాహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు, హాజరైన సంబంధిత జిల్లా అధికారులు

# విద్యా వ్యవస్థలో కీలక మార్పులకు ప్రభుత్వం చేయూత

### తొలిమెట్టును ప్రారంభించిన ఎంపీపీ, జెడ్పీటీసీ

**గుమ్మడిదల, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు సులువుగా పాఠాలు అర్థమయ్యే రీతిలో నో కాస్ట్‌లో కాస్ట్ అనే నినాదంతో వస్తువులు తయారు చేసి వాటి ద్వారా పిల్లలకు సులువుగా విద్యను అందించే కార్యక్రమం "తొలిమెట్టు"అని అడిషనల్ డీఈవో విజయ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీపీ ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌లు అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు బోధనా సామాగ్రి మేళను ఎంపీపీ, జెడ్పీటీసీ లు ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలలోని పాఠాలు చిన్న పిల్లలకు అంత సులువుగా ఉండే బోధన అంశాలతో కూడిన వస్తువులను తయారు చేసి వాటి ద్వారా పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా విద్యను బోధించే అద్భుతమైన కార్యక్రమం ఈ "తొలిమెట్టు" కార్యక్రమం అని అన్నారు. కేవలం సర్టిఫికెట్ కోసమే కాకుండా విద్యలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని తమ ఆలోచనలను తగ్గట్టుగా మలుచుకోడమే అసలైన విద్యార్థి లక్షమని వారు విద్యార్థులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనని పిల్లలకు సరైన విధానంలో చేరెలాగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులు నిజంగా గొప్పవారు, విద్యార్థులకు కేవలం గరువుల ద్వారానే కాకుండా తల్లిదండ్రుల లాగా ఆలోచించి ఈ వస్తువులను రూపొందించి, పిల్లల కోసం తమ విలువైన ఆలోచనలతో సులువైన పద్ధతిలో విద్యాభ్యాసంలో తోడ్పడుతున్నారని తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురభినాగేందర్ గౌడ్, వార్డు సభ్యులు వినోద్ గౌడ్, పద్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణి, బిక్షపతిరెడ్డి, రాంప్రసాద్, శీను, ఎస్ఎంసి చైర్మన్ సుదర్శన్, ఇన్చార్జ్ ఎంఈఓ రాంబాబు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయిని, ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



బోధనాభ్యాస సామాగ్రి మేళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను మండల పరిషత్ అధ్యక్షురాలు గంగన్నగారి యమున జయరాంరెడ్డి, వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సంతోష్ కుమార్, సిరిగ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు శేషత్వం రవి, గజవాడ మహేష్, జిల్లా, మండల నాయకులు సిద్ధిరాములు, శ్రీనివాస్, బాలనాపోతారెడ్డి పాల్గొన్నారు.

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు



గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని శేరిలా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు, డాక్టర్ శిరీష, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచి భాగ్యమ్మ మాట్లాడుతూ అంగన్‌వా కేంద్రంలో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని భుజించాలన్నారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ గర్భిణీలు నెలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు భుజించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు దేవలత, లక్ష్మి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

**చిన్నశంకరంపేట, జనవరి 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతి, యువకులకు క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటణలో తెలిపారు. వాలీబాల్, క్రికెట్, షటిల్ వంటి ఆటలను మండల స్థాయిలో నిర్వహించి గెలుపొందిన టీంలను జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడల పోటీలకు పంపిచనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల యువతి, యువకులు జనవరి 6వతేదిలోగా తమ టీంల వివరాలను ఆయా స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్‌లో పేర్లు, వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



మత్య కార్మికులకు గుర్తింపుకార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**నర్సాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:** మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవ ర్గంలోని 8 మత్య కార్మిక సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తో పాటు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, నాయకులు నగేశ్, మత్యకారులు తదితరులు పాల్గొన్నారు

## పందులను దూరంగా తరలించాలని పెంపకందారులకు నోటీసులు

**నర్సాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో పందుల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పందులను జనావాసాలకు దూరంగా తరలించాలని పందుల పెంపకందారులకు నోటీసులు ఇచ్చినట్లు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు. నర్సాపూర్ పట్టణంలో పందులు ఎక్కువగా సంచరిస్తున్నందున ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశముందన్నారు. పాలక వర్గ సమావేశంలో సభ్యులు పందులను తరలించాలని తీర్మానించినట్లు తెలిపారు. తీర్మానం ప్రకారం పందులను జనావాసాలకు దూరంగా తరలించాలని పెంపకందారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇందుకు వారు సహకరించి పందులను వెంటనే తరలించాలని కోరారు. కాగా గడువు లోపల పందులను పట్టణం నుండి తరలించకపోతే మున్సిపల్ ఆధ్వర్యంలో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ హెచ్చరించారు.

## పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:** పిఆర్‌టియుటిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్‌లు అశోక్‌గౌడ్, నాగేశ్, ఆంజనేయులు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామ్యానాయక్, మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లాలునాయక్, వీరేశం, ఖీరునాయక్, సర్వేష్, ఇంతియాజ్, భీంలా. సుచరిత, సబిత, మమత, నర్సింలు తదితరులుపాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంపు

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు సయ్యద్ మతీన్ ఆధ్వర్యంలో అతిథి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని, పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో వివిధ రకాల సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ఉదయం అల్పాహారం పంపిణీ, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేస్తూ మానవ సేవయే మాధవ సేవ అని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు అభినవలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, బాలమణి, అత్తెల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, లయన్స్ క్లబ్ సభ్యులు సంజయ్, దొంతుల సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెకప్ చేయించుకుంటున్న రాజమౌళి

# బిజెపి బలోపేతానికి కృషిచేయాలి : శ్రీశైలంగౌడ్

**నర్సాపూర్, జనవరి 4, ప్రభాతవార్త:**
బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలంగౌడ్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి శక్తి కేంద్రాల ఇంచార్జీల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. దీంతో ప్రజల్లో ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందన్నారు. అంతేగాక ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేసి బిజెపిని మరింత పటిష్టవంతం చేస్తామన్నారు. ఈ మేరకు నర్సాపూర్ నియోజకవర్గంలో 302 బూత్ కమిటీలు, 88 శక్తికేంద్రాలు ఉన్నాయని తెలిపారు. కాగా బూత్ కమిటీలు లేనిచోట వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈనెల 7న బూత్ కమిటీల సభ్యులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలతో నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్వర్యంలో నిర్వహించనున్న ఈ బూత్ కమిటీల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగించనున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రఘువీర్‌రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, గంగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోద రాజెందర్, బుచ్చేష్‌యాదవ్, అన్ని మండలాల అధ్యక్షులు , ఉపాధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, భూత్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నర్సాపూర్ నియోజకవర్గ పాలక్ కూన శ్రీశైలంగౌడ్



గట్టాగౌడ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

## ఆరెల్ల గట్టాగౌడ్‌కు ఘన నివాళులు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రస్తుత వైస్ చైర్మన్ ఆరెల్ల మల్లికార్జున్‌గౌడ్ తండ్రి ఆరెల్ల గట్టాగౌడ్ ప్రథమ వర్ధంతి వారి స్వగృహం నవాపేటలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలు ఆరెల్ల గట్టాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్‌కె. శ్రీనివాస్, జయరాజ్, శేఖర్, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్ మొహిద్దీన్, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, మోచి కిషన్, జుబేర్ అహ్మద్, కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పైసలు తీసుకున్నారు అనుమతులు ఇయ్యలేదు

- నాలుగు సంవత్సరాలుగా నానా ఇబ్బందులకు గురిచేసిన కార్యదర్శి,సర్పంచ్
-మండల కార్యాలయానికి వచ్చిన బాధితురాలు

**బషీరాబాద్,జనవరి 04,ప్రభాతవార్త:**
నాలుగు సంవత్సరాల క్రితం ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన ఓ మహిళకు పంచాయతీ కార్యదర్శి అనుమతి పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటన బషీరాబాద్ మండల పరిధిలో వెలుగులోకి వచ్చింది.పూర్తి వివరాల్లో కి వెళితే మండల పరిధిలోని ఎక్మాయి గ్రామానికి చెందిన ఖజాబీ అదే గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం నూతన ఇంటి నిర్మాణ పనులు చేపట్టింది.ఇందుకు అనుమతి ఇవ్వాలంటూ పంచాయతీ కార్యదర్శి రవి ని కోరగా నాలుగు సంవత్సరాల నుండి అనుమతి పత్రాలు ఇవ్వకుండా వేధిస్తుండటంతో బాధిత మహిళా గ్రామస్తుల సహాయంతో మంగళవారం నాడు బషీరాబాద్ మండల ప్రజాపరిషత్తు కార్యాలయానికి వచ్చి అధికారుల ముందు కార్యదర్శిని నిలదీసింది.ఇంటి నిర్మాణ పనులు చేపట్టడానికి అనుమతుల కోసం పంచాయతీ కార్యదర్శికి గతంలో 4500 రూపాయలు,మరోసారి 2 వేల రూపాయలు ఇచ్చినట్లు అధికారుల ముందు ఫిర్యాదు చేసింది. డబ్బులు తీసుకున్న ఇప్పటివరకు ఎలాంటి అనుమతి పత్రాలు కానీ రసీదు కానీ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు బాధితురాలు తెలిపింది.

## స్వచ్ఛంద సంస్థ సహకారంతో వికలాంగుడికి జీవనోపాధి ఏర్పాటు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ వికలాంగుల కాలనీకి చెందిన అన్వర్ పాషాకు శ్రీ రాజమాత ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు 25 వేల రూపాయలు అందజేసి జనరల్ స్టోర్ ఏర్పాటుకు సహకారం అందించారు. స్వచ్ఛంద సంస్థ సహకారంతో వికలాంగుడికి ఏర్పాటు చేసిన జనరల్ స్టోర్‌ను ఫౌండేషన్ స్థాపకుడు ఉదయ్ రెడ్డి బుధవారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో గత రెండు సంవత్సరాలుగా కరోనా సమయం నుండి ఎదో విధంగా తమ వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు కుట్టు మిషన్లు, దుప్పట్లు, నిత్యావసర సామాగ్రి తదితర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. డాక్టర్ పద్మ, గుప్పెడంత మనస్సు టీవీ సీరియల్ నటుడు ముఖేశ్ గౌడ్ సౌజన్యంతో కిరాణా షాపును ఏర్పాటు చేయించామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మున్ముందు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, షాపు నిర్వహకుడు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్యే

**మర్పల్లి జనవరి 3ప్రభాతవార్త :**
గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించెందుకే మీతో నేను కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డా,మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలంలోని రావులపల్లి గ్రామంలో బుధవారం నాడు మీతో నేను కార్యక్రమంలో పాల్గొని వివిధ శాఖల అధికారులు నాయకులతో కలసి గ్రామంలోని వీధులన్ని పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో లూజు వైరింగ్‌ను సరిచేయాలని నూతన స్తంబాలను అవసరమున్న చోట ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో కొన్ని వార్డులో నీరు సరిగా రావడంలేని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తేగా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు గ్రామంలో నెలకొన్న సమస్యలను సంబందిత శాఖల అధికారులు పరిష్కరించాలని కోరారు గ్రామాభివృద్ధి కోసం 7లక్షల రూపాయలు మంజేరి ఇవ్వడం జరుగు తుందని వాటితో ప్రలకు అవసరమైన పనులచేపట్టాలని అన్నారు జనవరి 18 నుడి గ్రామాల్లో కంటివెలుగు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వృద్దులు కంటి సమస్యలున్నావారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని వారు కోరారు గ్రామాల అభివృద్దితో పాటు ప్రజా సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకారు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు ఈకార్యక్రమంలోసర్పంచ్ దేవమ్మ ఎంపిటీసి రవెందర్ జడ్‌పిటీసి మదుకర్ మండల ఉపాధ్యక్షులు మొహన్‌రెడ్డి పార్టి అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు శ్రీనివాస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



చందంపేటలో శేరి స్వామిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**చిన్నశంకరంపేట, జనవరి 4, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహ్మద్‌గౌస్ తల్లి బేగం, చందంపేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త శేరి స్వామి తండ్రి కిషన్ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులను బుధవారం పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, సర్పంచ్‌లు మంచాల లక్ష్మణ్, శ్రీలత ఉనారు.

## మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ పార్టీ

**తాండూరు టౌన్ జనవరి4,ప్రభాతవార్త :**
మత్స్యకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని గొల్ల చెరువు దగ్గర మత్స్యకారులు ధర్నా చెపట్టారు.దింతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ మత్స్యకారులకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పదిరోజుల నుంచి మత్స్యకారులు గొల్లచెరువులో ధర్నా చేస్తున్న పట్టించు కోవడం లేదని గొల్ల చెరువులో పూర్తిగా నిండిన గుర్రపు టెక్కు,వ్యర్థ పదార్థాలు దానితో మత్స్య కార సోదరులకు ఎంతో కష్టం ఏర్పడిందని చెరువుపై దాదాపు 100కు టుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.ఇక్కడున్న ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీ ,మున్సిపల్ చైర్మన్ గాని వారిని పట్టించుకునే నాథుడే లేదని వాళ్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ లేని పక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

## రాబోయే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం

**పరిగి జనవరి 4, ప్రభాతవార్త :**
రాబోయే ఎలక్షన్లలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని నరసింహ పేర్కొన్నారు.బుధవారం పరిగి అసెంబ్లీ ముఖ్యనాయకుల సమావేశం అసెంబ్లీ కన్వీనర్ నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి పలువురు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పటేల్ ...పరిగిలో కూడా రాబోయే ఎన్ని కల్లో బిజెపి రావడం ఖాయమన్నారు.బిజెపి నుండి అనేక సంక్షేమ పథకా లు వస్తున్నాయని అంతేకాకుండా గ్రామ పంచాయతీకి ఇచ్చిన నిధులు తెలంగాణ ప్రభుత్వం దోచుకోవడం జరిగిందని బిజెపి నుండి వచ్చిన నిధులు డైరెక్టుగా గ్రామ పంచాయతీలకు జమ చేయాలని అన్నారు. తెలం గాణ ప్రభుత్వం దోచుకున్న డబ్బులను తిరిగి గ్రామపంచాయతీలోకి వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ పాలక్ ఆకుల విజయ,పరిగి అసెంబ్లీ ప్రబారి పోరెడ్డి,నర్సింహారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పటేల్,రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఏవి రాములు,గిరిమోని శ్రీనివాస్,జిల్లా కార్యదర్శులు కేశవులు,పెంటయ్య, అధికార ప్రతినిధి బాలకృష్ణరెడ్డి,పరిగి అసెంబ్లీకి సంబంధించిన అన్ని మండలాల అధ్యక్షుడు పాల్గొన్నారు.

## పోలియో వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించాలి

**మేడ్చల్, జనవరి 4. ప్రభాతవార్త :**
వ్యాధి నిరోధక టీకాలను చిన్నారులకు వేయించాలని, ముఖ్యంగా పోలియో వ్యాక్సిన్‌ను మరువకూడదని మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయ నందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం 9 నెలల చిన్నారులకు అందించే పోలియో బూస్టర్ డోస్, జెఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జడ్పిటిసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగవైకల్య కలగడానికి కారణ మయ్యే పోలియో దరిచేరకుండా ఉండాలంటే పోలియో వ్యాక్సిన్‌ను చిన్నారులకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయనందరెడ్డి, మండల వైద్యాధికారి శైలజ, సీహెచ్‌ఓ మహల, ఎంపిహెచ్ఈఓ అహమ్మద్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఉన్న బస్తీ దవఖానాలను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 4, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్, పోచారంలలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవఖానాల పనులను బుధవారం చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని పోచారం, యం నంపేట్ గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో దాదాపు 20 లక్షల అంచనాతో నిర్మిస్తున్న బస్తీ దవఖానాల పనులను పరిశీలించారు. బస్తీ దవఖానాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్, మున్సిపల్ బీఆర్ఎస్ వ ర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాకారంలో బోధనాభ్యాస సామాగ్రి మేళా

**వర్గల్, జనవరి 4 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలం శాకారం గ్రామంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మండల విద్యాధికారి సునీత ఆధ్వర్యంలో బోధనాభ్యాస సామాగ్రి మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా డిసెంబర్, జనవరి మాసాలలో కృత్యాధార బోధనను క్రియాశీల పర్చటానికి అవసరమైన బోధనాభ్యాసన సామాగ్రి యొక్క ఆవశ్యకతను గుర్తించి ఉపాధ్యాయులలో దాగిన నైపుణ్యాలను, సృజనాత్మకతను వారు రూపొందించిన బోధనాభ్యాసన సామాగ్రి ద్వారా మేళాలలను మండల, రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా ఖర్చులేని బహుళ ప్రయోజనాలు కలిగిన కృత్య సామాగ్రిని ప్రోత్సహించాలనేది ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణ కుమారి, ఎంఈఓ సునీత, వర్గల్ జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయున్ని శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కుమ్మరి శంకర్

## గజ్వేల్‌లో బిజెపి సన్నాహక సమావేశం

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సన్నాహక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ అసెంబ్లీ నాయకుడు కుమ్మరి శంకర్ పాల్గొన్నారు. ఈనెల 7వ తేదీన జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల పోలింగ్ బూత్ కమిటీల మహాసమ్మేళనం ఢిల్లీ నుండి వర్చువల్ మీటింగ్ నిర్వహిస్తారని, గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞా గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు యెల్లు రాంరెడ్డి, నందన్‌గౌడ్, దుర్గారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, అసెంబ్లీ కో-కన్వీనర్లు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బిజెపి సీనియర్ నాయకులు ఎల్కంటి సురేష్ పాల్గొన్నారు.

## నెంటూర్‌లో సిహెచ్‌సి ప్రారంభం



సిహెచ్‌సి ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**వర్గల్, జనవరి 4 (ప్రభాతవార్త):** వర్గల్ మండలంలోని నెంటూర్ గ్రామంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సిహెచ్‌సి (కస్టమర్ హైరింగ్ సెంటర్)ను ప్రారంభించారు. ఎపిఎం యాదగిరి మాట్లాడుతూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సెంటర్‌లో ట్రాక్టర్, రోటవేటర్, గడ్డి కట్టే మిషన్ అందుబాటులో ఉన్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నిమ్మ రంగారెడ్డి, ఎంపిటిసి శ్యామలషాదుల్, ఉపసర్పంచ్ కొండల్‌గౌడ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, ఏఓ సీసా శైని, సిసిలు సత్యనారాయణ, సుభాష్‌గౌడ్, నర్సింలు, సాయిలు, స్వామి, భాస్కర్, పద్మలత, ఎంఎస్‌సిఓ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## పైతరలో ఉచిత వైద్య శిబిరం

**కొల్చారం, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పైతర సర్పంచి వెల్మకన్న సంతోష్ ఎల్లేశం, మల్లారెడ్డి హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ మహమూద్ అన్నారు.బుధవారం కొల్చారం మండలం పైతర గ్రామ పంచాయతీ కార్యాలయంలో హైదరాబాద్‌లోని సూరారం మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచి వెల్మకన్న సంతోష ఎల్లేశం ప్రారంభించారు. శిబిరంలో 200 మంది ప్రజలకు షుగర్, బీపీ, మోకాళ్ల నొప్పులు, ఆస్తమా, కంటి పరీక్షలు, ఎర్నియా తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. మెరుగైన వైద్య కోసం 40 మందిని మల్లారెడ్డి హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి సంతోష ఎల్లేశం, మల్లారెడ్డి హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ మహమ్మద్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాబన్నగారి రవి తేజారెడ్డి, వైద్యులు అరుణ్‌కాంత్ రెడ్డి, స్రవంతి, సిబ్బంది అరుణ, సోని, హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగకు వెళ్లే కార్యక్రమం



గొల్లపల్లిలో గంగకువెళ్లే కార్యక్రమంలోపాల్గొన్న వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, ఉత్సవాల్లో భాగంగా బుధవారం గంగకు వెళ్లే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత, బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు పాల్గొనగా ఒగ్గు కళాకారులు పాటలతో కళారూపాలను ప్రదర్శిస్తు గంగకు వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, గ్రామస్తులు, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.

## పేదలకు ఎంతో ఉపయోగం సిఎంఆర్ఎఫ్

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జనవరి 4 ప్రభాతవార్త:**
సిఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లోని ఆమె క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కు రూ. 60 వేలును బాధితుడు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఎంతో ఉపయోగపడతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, నాయకులు సత్యంగౌడ్, తొంట వెంకటేశ్, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

**గజ్వేల్, జనవరి 4 (ప్రభాతవార్త):** మార్వాడి సంఘం అధ్యక్షుడు బాబూలాల్ మనుమరాలు రియ(3) బుధవారం ఉదయం ఇంట్లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడడంతో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. చిన్నారి రియా మృతి చెందడంతో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చిన్నారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి ధైర్యం ఉండాలని చెప్పి మనోధైర్యం కల్పించారు. ఇలాంటి విషాద ఘటన జరగడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూడాలని, నీటి సంపులపై మూతలు ఎప్పటికీ మూసి ఉంచాలన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు గుంటుకు రాజు, మార్వాడి సంఘం నాయకులు మాణిక్‌లాల్, గోపాల్, నిర్మల్ తదితరులు ఉన్నారు.



చిన్నారి మృతదేహాన్ని పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి



ఎంపి బిబి పాటిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 4, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శివశ్రీ బిబిపాటిల్ హైద్రాబాద్‌లోని ఎంపి క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్ అధ్వర్యంలో బుధవారం శాలువ, పూల బుకేను అందజేసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిబిపాటిల్ మాట్లాడుతూ అతి త్వరలోనే ఓబిసిని సాధించుకుందామని చెప్పారు. జిల్లాలోని వీరశైవ తింగాయత్‌లో అంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్, శివచంద్రకుమార్‌పాటిల్, జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్, కార్యదర్శి బస్వరాజ్, కార్యవర్గ సభ్యులు వీరబద్రి, అరుణ్‌కౌలాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద రోగులకు సిఎంఆర్‌ఎఫ్ ఆపన్న హస్తం : ఎంపి



సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేస్తున్న ఎంపి బిబి పాటిల్

**జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ పథకం నిరుపేద రోగులకు అపన్నహస్తంగా పనిచేస్తోందని జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కోహీర్ పట్టణానికి చెందిన అంబమ్మ కటుంబ సభ్యులకు 2లక్షల రూపాయల ఎల్ఓసిని అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి బిబి పాటిల్ మాట్లాడుతూ కోహీర్ పట్టణానికి చెందిన అంబమ్మ అనారోగ్యంతో అవస్థలు పడుతోందని, మెరుగైన చికిత్సను అందుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకుని సిఎంఆర్‌ఎఫ్‌లో 2లక్షల రూపాయలను మంజూరు చేయించినట్లు వివరించారు. తెలంగాణలోని ప్రతి పేద వానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు షేఖ్ ఫరీథ్, మోహన్‌రెడ్డి, కోహీర్ ఎంపిటిసి సభ్యులు హన్నన్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు దనుంజయ

**అల్లాదుర్గం, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అల్లాదుర్గం మండల శాఖ ఆధ్వర్యంలో సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను అల్లాదుర్గం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దనుంజయ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మండల అధ్యక్షుడు గురుచరన్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, నరేందర్ గౌడ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో మూడువేల ఎకరాలకు సాగునీరు

### చైర్మెన్ లింగాగౌడ్



నీటిని విడుదల చేస్తున్న ఛైర్మెన్ లింగాగౌడ్

**జోగిపేట, జనవరి 04, ప్రభాతవార్త:** తాలెల్మ శ్రీ రేణుకా ఎల్లమ్మతల్లి ఎత్తిపోతల పథకం కింద ప్రస్తుతం యాసంగి సీజన్‌లో మూడు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ లింగాగౌడ్ తెలిపారు. అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ ఆదేశానుసారం ఈ లిఫ్ట్ నుంచి సాగుకోసం నీటిని ఛైర్మెన్ లింగాగౌడ్ మోటార్ల స్విచ్‌ఆన్‌చేసి నీటిని విడుదల చేశారు. గడిపెద్దాపూర్, సాయిపేట ఫీడర్‌లకు నీటిని వదలటం జరుగుతుందని, మొత్తం 34 చెరువులు నింపటంద్వారా మూడు వేల ఎకరాలకు యాసంగిలో సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఇరిగేషన్ డిఇ శ్రీనాథ్, ఎఇ విజయసాగర్, సాయిపేట సర్పంచు మల్లేశం, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

**దుబ్బాక, జనవరి 4, ప్రభాత వార్త:** దుబ్బాక మండల పరిధిలోని హబ్షీపూర్‌లో గ్రామ మాజీ ఎంపిటిసి, బిజెపి నాయకుడు పుట్ట వంశీ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా అలాగే దుబ్బాక పట్టణంలో బిజెపి నాయకుడు బెజ్జంకి సప్తగిరి తంగ్రి ఇటీవలే మృతి చేందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బిజెపి నాయకులు దూలం వెంకట్ గౌడ్, మచ్చ శ్రీనివాస్, రమేష్ రెడ్డి, నాయకులు ఉన్నారు.

#### నూతన సంవత్సరాన్ని ప్రతిఒక్కరినీ సెలబ్రేట్ ఈక్వెల్ అని అభ్యర్థిస్తోన్న ఏరియల్

తమ నూతన సెలబ్రేట్ ఈక్వెల్ ఫిల్మ్‌లో ఒకవేళ వారు సమానంగా లేకపోతే మనం చేసుకునేది నిజంగా వేడుకేనా అనే ప్రశ్న లేవనెత్తిన ఏరియల్ కేవలం 27శాతం మంది మహిళలు మాత్రమే తమ భర్తలు తమ భారాన్ని వేడుకల సమయంలో సమానంగా పంచుకుంటున్నారని వెల్లడించింది. ఈ నూతన సంవత్సర వేళ ప్రతి ఒక్కరినీ సెలబ్రేట్ ఈక్వెల్ అని ఏరియల్ అభ్యర్థిస్తోంది. ఈ సందర్భంగా పీ అండ్ జీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అండ్ పీ అండ్ జీ ఇండియా ఫ్యాబ్రిక్ కేర్ వైస్ ప్రెసిడెంట్ శరత్ వర్మ మాట్లాడుతూ ఏరియల్ వద్ద తామెప్పుడు కూడా ఈ ప్రపంచం కోసం అత్యుత్తమ ప్రపంచాన్ని నిర్మించాలని కోరుకుంటామన్నారు.

# టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే టికెట్ రేసులో ఉన్నాను

## డిసిసిబి ఉమ్మడిజిల్లా ఉపాధ్యక్షులు మాణిఖ్యం

**సంగారెడ్డిబ్యూరో జనవరి 4,ప్రభాతవార్త:** సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్‌ఎస్ ఎమ్మెల్యే టికెట్ రేసులో తాను ఉన్నానని, డిసిసిబి ఉమ్మడి మెదక్‌జిల్లా ఉపాధ్యక్షులు పట్నం మాణిఖ్యం అన్నారు. బుధవారం సంగారెడ్డి సమీపంలోని ఒక ప్రైవేటు పంక్షన్‌హాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ, తన రాజకీయా ఆశలు, ఆశయాలు ప్రణాళీక గురించి వివరించారు. ఈసందర్భంగా పట్నం మాణిఖ్యం మాట్లాడుతూ ఎమ్మెల్యే కావడం తనచిరకాల స్వప్నమని అన్నారు. గత 20సంవత్సరాల నుండి తాను ఎమ్మెల్యే రేసులో ఉన్నానని అన్నారు. సమయం కలిసిరాక అవకాశంరా లేదని అన్నారు. 40సంవత్సరాల రాజకీయజీవితంలో ప్రజల సమస్యలు తెలసిన వాడినని అన్నారు. పార్టీలో కష్టపడిపనిచేస్తూ, పార్టీటికెట్ ఆడగడంలో తప్పులేదుకదా అన్నారు. ఇది పార్టీ వ్యతిరేక సమావేశంకాదని అన్నారు.సంగారెడ్డినియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌లో గ్రూపులు,వర్గాలులేవని స్పష్టం చేశారు. పార్టీటికెట్ ఆశిస్తున్న విషయాన్ని, ఇప్పటికే, ఆర్థీకమంత్రి దృష్టికి కూడ తీసుకెళ్ళానని అన్నారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి నోటీస్‌లో పెడతానని మంత్రి అన్నారని పట్నం మాణిఖ్యం తెలిపారు. తానకు గతంలో సిడిసి చైర్మెన్ పదవి, ప్రస్తుతం డిసిసిబి ఉపాధ్యాక్షపదవి రావడం రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ దయవల్లనే వచ్చాయని గుర్తుచేశారు. తాను 2016లో టిఆర్‌ఎస్‌లో చేరినప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ తనను ప్రశంషిస్తూ,నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచే శారు. తనప్రతిభను గుర్తించి పార్టీ టికెట్ ఇస్తే, సంగారెడ్డి నియోజ కవర్గం నుండి పోటీలో ఉంటానని, పార్టీ మరోకరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపుకు కృషిచేస్తానని అన్నారు. పార్టీనిర్ణయమే తమకు తుది నిర్ణయమని పట్నం మాణిఖ్యం అన్నారు. 2001లో టిఆర్‌ఎస్ ఏర్పాటు ప్రారంభంలో కెసిఆర్ వెంట వెళ్ళీ ఉంటే, ఇప్పటికే ఎమ్మెల్యేగా అయ్యోవానినని అన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి

## ఇంటర్ విద్యార్థులకు ఎంసెట్ ప్రత్యేక తరగతులు

### డిఐఈఓ సూర్య ప్రకాష్

**దుబ్బాక, జనవరి 4, ప్రభాత వార్త:** దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ఎంసెట్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించే విధంగా ప్రతి కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సూర్య ప్రకాష్ అన్నారు. బుధవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాలకు సంబంధించిన నూతన కేసీఆర్ భవనంలో విద్యార్థులకు కొనసాగుతున్న తరగతులను పరిశీలించారు. వచ్చే వార్షిక పరీక్షల కోసం కళాశాలలో విద్యార్థుల కేటాయింపుకు సంబంధించిన వివరాలను కూడా సేకరించారు. కళాశాల తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. కళాశాల నూతన భవనంలోకి మారిన సందర్భంగా విద్యార్థుల అనుభావాలను, ఇంకా అవసరమయ్యే సౌకర్యాలకు సంబంధించిన అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు కావల్సిన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలతో పాటుగా మార్చి 15 నుండి థియారి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదువుకోవాలన్నారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం నూతన భవనంలోకి తొలిసారిగా వచ్చిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సన్మానించారు. లెక్చరర్లు ఇంగు శివకుమార్, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, శైలజ, స్వప్న, సంతోష్, రఘునందన్, శ్రీనాథ్, సాంబశివరావు, రవి, స్వామి, విజయ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తేజశ్రీ మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలి

### -ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ

**పాపన్నపేట, జనవరి 4, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో మృతి చెందిన భాషబోయిన తేజశ్రీ మృతికి తెలంగాణ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం సత్యనారాయణ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన తేజశ్రీ మృత్యువుతో పోరాడి మంగళవారం కానరాని లోకాలకు చేరిపోయిందన్నారు. తేజస్విని అక్టోబరు 19న వివాహమాడిన సాయిరెడ్డి యశ్వంత్‌రెడ్డి చేసిన మోసానికి తేజస్విని బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. తేజశ్రీ భర్త చేసిన మోసంతో జీవితంపై విరక్తి చెంది నెల రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసిందని, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చొరవతో ఆర్‌విఎం ఆస్పుత్రిలో చేరించగా చికిత్స అందుకుంటూ మంగళవారం తెల్లవారు జామున తిరిగిరాని లోకాలకు చేరిపోయిందని విచారం వ్యక్తం చేశారు. సాయిరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణలో ముదిరాజ్‌లకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. తేజస్విని మృతికి కారకులైన సాయిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం సిఎం ఫామ్ హౌజ్‌లో రెడ్డబోయిన అందజయ్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ముదిరాజ్‌లపై దాడులు జరుగుతున్నా రాష్ట్ర శాఖ అధ్యక్షులు స్పందించకపోవడం విస్మయాన్ని కల్గిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి బండి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు ప్యాట స్వామి, కోశాధికారి పోచమ్మల నాగభూషణం, గౌరవ అధ్యక్షులు భీమరి శ్రీనివాస్, మెదక్ మండల అధ్యక్షులు రాసపల్లి నారాయణ, జిల్లా కార్యదర్శి భీమరి కుమార్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

### లబ్దిదారులకు చెక్కులు అందజేత

**జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం అందచేశారు. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 253 మంది లబ్దిదారులకు 2 కోట్ల 53లక్షల 29వేల 349 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియొద్దిన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు యండి రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళీక్రిష్ణ గౌడ్, మజీ కౌన్సిలర్‌లు రాములు నేత, మహ్మద్ యూనిస్, అబ్దుల్లా, నాయకులు వైజ్యనాథ్, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కటుంబానికి పిఎంజెజెవై డబ్బు అందజేత

**రేగోడ్, జనవరి 4, ప్రభాతవార్త:** రేగోడ్ మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన మ్యాతరి భూమయ్య, తండ్రి కిష్టయ్య కొంతకాలం క్రితం మరణించడం జరిగింది. స్థానిక బ్యాంక్ అయిన ఏపీజీవీబీ బ్యాంకు అకౌంట్‌లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెవై) పథకంలో పాలసీదారుడు కావడం వల్ల ఆ పథకం పాలసీదారుడు కావడం వల్ల ఆ పథకం ద్వారా లభించిన "2 లక్షల రూపాయలు మ్యాతరి భూమయ్య కూతురు మ్యాతరి మేఘన (17) కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ షేక్ మున్న, ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రదీప్, వినయ్, అకౌంటెంట్ రామకృష్ణ, క్యాషియర్ రమణ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ఎం అజయ్ కుమార్, కె మహేశ్వర్ గౌడ్ ఇతరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**న్యాల్‌కల్, జనవరి 4, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం పోలీసులు అవగాహన కల్పించారు. గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై, బాల్య వివాహాలపై, మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు తమ ఫోన్‌లో అపరిచితులపై అనవసరమైన మాటలు మాట్లాడవద్దని, తమకు వచ్చే ఓటిపిలను ఎలాంటి పరిస్థితిలోనే ఇతరులతో పంచుకోరాదని సూచించారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హద్నూర్ పోలీసు ఠానా హెడ్ కానిస్టేబుల్ సంజీవ్, కానిస్టేబుల్ సంగమేశ్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయ సాధనలో విద్యార్థులు ముందుడాలి

### బంజారా సేవాలాల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్

**నారాయణఖేడ్, జనవరి 4 ప్రభాతవార్త:** విద్యార్జనే ధ్యేయంగా విద్యార్థులు నిరంతరం శ్రమిస్తూ ఉన్నత లక్ష్యాల సాధనలో తల్లిదండ్రుల ఆశయాలను నేరవేర్చేలా కృషి చేయాలని బంజారా సేవాలల్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రమేష్ చౌహన్ అన్నారు. ర్యాకల్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జ్ఞానేశ్వర్, మాజీ సర్పంచ్ అంజయ్య, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ సాయాగౌడ్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, తదితరులు

## నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణలు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 4, ప్రభాతవార్త:** కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నాడు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) సంగారెడ్డి జిల్లా క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి కట్‌చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు చేరువై మరిన్ని మెరుగైన సేవలు అందించాలన్నారు. అందరి సమన్వయంతో జిల్లాను అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేద్దామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు నగేష్, అంబదాస్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రాములు, కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, అన్ని డివిజన్నల అధ్యక్షకార్యదర్శులు, తాహసిల్దారులు పాల్గొన్నారు.

### పద్మశాలి ఉద్యోగ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణఖేడ్, జనవరి 4 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం వారు 202 3 క్యాలెండర్, డైరీని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు రోషన్‌రెడ్డి, రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ మారుతి, నాగల్‌గిద్దా ఎంపీపీ ఉపాధ్యక్షులు పండరియాదవ్, మావినెల్లి సర్పంచ్ విఠల్ రావు, సీపీఎం డివిజన్ నాయకులు చిరంజీవి పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**జోగిపేట, జనవరి 04, ప్రభాతవార్త:** టిఎస్‌జిఆర్ఇఏ 2023కి సంబంధించిన క్యాలెండర్‌ను బుధవారంనాడు అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మనోహర్‌ప్రసాద్‌లు ఆవిష్కరణ చేశారు. జోగిపేటలోని విశ్రాంత ఉద్యోగుల భవనం ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో అసోసియేషన్ నాయకులు వెంకటేశం, శంకరప్ప, రాధాక్రిష్ణగౌడ్, నర్సింలు, సదాశివగౌడ్, భూమయ్య, యాదగిరి, శ్రీరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### టిఎస్ పిఆర్టీయూ కాలమాని ఆవిష్కరణ

**రేగోడ్, జనవరి 4, ప్రభాతవార్త:** రేగోడ్ మండలంలోని విద్యాధికారి కార్యాలయం (మండల వనరుల కేంద్రం) వద్ద 2023 సంవత్సర నూతన కాలమనిని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేగోడ్ మడల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రేగోడ్ మండల ఎస్ఐ సత్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రేగోడ్ మండల టిఎస్ పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు జరిగేటట్లు చూడాలనీ, నూతన సంవత్సర కానుకగా ట్రాన్స్ఫర్లను వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టిఎస్ పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్, గజవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా బాధ్యఉలు వెంకట్, పిఆర్టియు మండల అధ్యక్షుదు అంజిబాబు, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, మండల బాధ్యులు పంతులు కృష్ణ, అశోక్, మండల ప్రాథమిక సభ్యులు శివాని, విఠల్, నవీన్, సందీప్, రజిత, కల్పన, రికార్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, సుకన్య, మండల ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి హరీష్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



మంత్రి హరీష్ రావుకు మొక్కను అందిస్తున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**దుబ్బాక, జనవరి 4, ప్రభాత వార్త:** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలు బుధవారం మర్యాధపూర్వకంగా కలసి మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు భూంపల్లికి ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి రాక

**అక్బర్‌పేటభూంపల్లి, జనవరి 4, ప్రభాత వార్త:** నూతనంగా ఏర్పాటైన అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించాడానికి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం రావడం జరుగుతుందని మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఆత్మకమిటి, మార్కెట్ కమిటి, పిఏసిఎస్ పాలకవర్గం, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బిఆర్‌ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వరిలో తెగుళ్ల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా వ్యవసాయాధికారి నర్సింగరావు

**జోగిపేట, జనవరి 04, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి పంటలో తెగుళ్ల నివారణకు అవసరమైన జాగ్రతలను రైతులు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు రైతులకు సూచించారు. బుధవారంనాడు మండల పరిధిలోని దానంపల్లిలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి నిత్యం తాజా నీటిని వరి పంటకు అందించాలన్నారు. అలాగే నారు వేసే సమయంలో దుబ్బ కొనలను తుంచి నాటు వేయాలని, ఆరోగ్యంగా నారు పెరగడానికి ఎకరాకు కేజి యూరియా, మంకోజెబ్, కర్బందిజం ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. ఇకపోతే యాసంగిలో పంటల లెక్కలు పక్కాగా ఉండాలని వ్యవసాధికారులకు ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో ఈ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని, క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల లెక్కలను పక్కాగా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి ఏవో విజయరత్న, ఏఇవోలు శ్రీకర్, శ్రీనివాస్, అనిత, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చింత ప్రభాకర్

## కందిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కంది, జనవరి 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలో పలు అభివృద్ధి పనుల నిర్మాణానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, చేనేత కా ర్పోరేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన కందిలో సిసి రోడ్డు, సిసి మురుగుకాల్వలు, అండర్ డ్రైనేజ్ పనుల నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విమల వీరేశం, ఎంపిపి అధ్యక్షురాలు సరళ, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, నాయకులు ఖాజా ఖాన్, మోహన్‌రెడ్డి, యండి గౌస్, జంగయ్య, ఆనంద్‌రావు, వడ్ల రవి, ఖాజా ఖురేషి తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా బయో-ఎంజైమ్ దినోత్సవం

**పటాన్‌చెరు, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయంలో బుధవారం "ప్రపంచ బయో-ఎంజైమ్ దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. భారతీయ మహిళా ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ (డబ్ల్యూఐసీసీఐ), హైదరాబాద్‌లోని బయో-ఎంజైమ్ కౌన్సిల్, భారతీయ బయో-ఎంజైమ్, ఎంటర్ ప్రెన్యూర్స్ అకాడమీల సౌజన్యంతో ఈ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డబ్ల్యూఐసీసీఐ ఉపాధ్యక్షురాలు రేవతి మాచర్ల, బయో-ఎంజైమ్‌ల ఆవిష్కర్త డాక్టర్ రోసుకాన్ పూంపన్‌వాంగ్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సహజ సిద్ధ పదార్థాలతో బయో-ఎంజైమ్‌ల తయారీ విధానాలను గీతమ్‌లోని ఈ-క్లబ్, ఆవిష్కరణల మండలి, ఫార్మసీ విద్యార్థుల అసోసియేషన్‌ల విద్యార్తులకు ఆమె ఉద్బోధించారు. విద్యార్థులతో తయారు చేయించడమే గాక, అప్పటికే తయారు చేసి సిద్ధంగా ఉన్న బయో-ఎంజైమ్‌లో గీతం పక్కనే ఉన్న నీటి కుంటలో కలిపించారు. మనం రసం తీసుకున్నాక పడేసే నారింజ, నిమ్మ, బత్తాయి తొక్కలతో సిట్రస్ బయో-ఎంజైమ్‌ను తయారు చేసినట్లు చెప్పారు. చెరువులోకి మురికి, చదు దుమ్ములను ఈ ఎంజైమ్ తినేస్తుందని, తద్వారా నీరంతా శుద్ధి అవుతుందన్నారు. ఈ ఎంజైమ్ ఉపయుక్తమైన బాక్టీరియాను పెంపొందించడంతో పాటు నీటిలో ఆక్సిజన్ స్థాయిని మెరుగుపరుస్తుందని, నీటి మొక్కలను ఉపకరిస్తుందని ఆమె చెప్పారు. ఈ ప్రక్రియలను విద్యార్థులంతా తమ ఇళ్లలో ఆచరించడం ద్వారా వ్యర్థాల పునర్వినియోగించడంతో పాటు పర్యావరణాన్ని కూడా పరిరక్షించవచ్చని ఆమె ఉద్బోధించారు. అనంతరం ఆమె విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జవాబుల్విడమే గాక, వారితో ఆయా ప్రక్రియలన్నింటినీ చేయించడం జరిగింది.

## నేటి నుంచి మోతీమాత జాతర ఉత్సవాలు

### -జాతరకు మంత్రి తన్నీరు హరీష్‌రావు రాక

**జహీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న గిరిజనుల ఆరాధ్యదైవం మోతీమాత ఆలయ పరిసరాల్లో రెండు రోజుల పాటు జాతర ఉత్సవాలను ఈ నెల 5వ తారీఖు నుంచి 7వ తేదీ వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది. సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాలోని గిరిజన తండాల నుంచి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే మోతీమాత జాతరలో భక్తులకు తగు సౌకర్యాలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని జాతర కమిటి అధ్యక్షులు సర్పంచ్ రామ్‌శెట్టి, ప్రధాన కార్యదర్శి దేవిసింగ్ జాదవ్, డిసిసిబి డైరెక్టర్ కిషోర్ రావు పవార్, టీ బేసన ప్రధాన కార్యదర్శి తులసిరామ్ రాథోడ్‌లు పేర్కొన్నారు. ఆయా తండాల నుంచి గిరిజనులు పల్లకిలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని జండా కార్యక్రమంతో జాతరను ప్రారంభిస్తారన్నారు. శుక్రవారం మోతీమాతకు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 6వ తేదీన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారన్నారు.

## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి



సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 4, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్న అసమానతలనను చదును చేయాలని, సమసజా పరివర్తన లక్ష్యంగా విద్యా ద్వారానే బలహీన వర్గాలు అభివృద్ధి సాధ్యమని తపించి, 18వ శతాబ్దంలోనే విద్యా ప్రాముఖ్యతనున గుర్తించి, మొదటి ఉపాధ్యాయురాలిగా మహిళా విద్యాభివృద్ధికి పాటుపడిన మహనీయురాలు మాత సావిత్రిబాయి పూలే అని టిపిటిఎఫ్ నాయకులు అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేష్ సంగారెడ్డి జిల్లా అధ్యర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని ఉపాధ్యాయ భవన్‌లో సావిత్రి బాయి పూలే చిత్రపటానిక పూలమాలు వేసి ఘనంగా నివాళుల్పరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జిల్లా కౌన్సిలర్ లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, మర్రి ప్రశాంతి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, పుల్కల్, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ, జిల్లా నాయకులు గీతామాలిని, రాధ, ఆనందం మొదలగువారు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 4 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణం నుంచి రాయిపల్లి పీడబ్ల్యుడి రోడ్డు మీదుగా ముగ్దుంపూర్, పంచగామ , రాణాపూర్, తుమ్నూరు వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు రూ.4కోట్ల 25 లక్షల 75వేలు మంజూరైనట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలి పారు. బుధవారం ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ రుబినా బేగం నజీం, ఎ.ఎం.సి. వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పరశురాం, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

### నేడు న్యాల్‌కల్‌లో బ్రాహ్మణ సేవా సంస్థ సమావేశం

**న్యాల్‌కల్, జనవరి 4, ప్రభాతవార్త:** ఈ నెల 5న న్యాల్‌కల్‌లో బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సేవా సంస్థ మండల అధ్యక్షులు సతీష్ కుల్‌కర్ణి పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి జిల్లా, డివిజన్, తాలుకా శాఖల బాధ్యులు ము ఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. సమావేశంలో సేవా సంస్థలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలపై చర్చించడంతో పాటు ఫిబ్రవరి మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఉప నయనాలపై చర్చించి నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఉప నయనాల కార్యక్రమం ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.